



పెద్దకుమార్తె పెళ్ళి విషయంలో ఇంటిలో [illegible] తాపత్రయపడవలసిన అవసరం లేకపోయింది. సుబ్బయ్యకు. ఎవరో ఒక మధ్యవర్తి ద్వారా సంబంధం కుదిరింది. మూడు ముళ్ళూ పడ్డాయి. ఇప్పుడు భర్త, ఆమె, పిల్లలూ కలిసి తింటూ సుఖంగా ఉంటున్నారు. రెండవ కూతురు నాగమణి పెళ్ళి విషయంలోనే వచ్చింది గొడవంతా.

పెద్ద అమ్మాయి కంటె నాగమణి చిన్నప్పటి నుండి కాస్త ఉషారైనది. దానికి తోడు సుబ్బయ్య ఆమెను థర్డుఫారం వరకే చదివించాడు. అదే సుబ్బయ్య చేసిన పెద్ద పొరపాటు. పెద్ద కూతురులాగ అసలు చదువు చెప్పించకపోయినా బాగుండేది. లేదా పూర్తిగా చెప్పించినా బాగుండేది. ఈ సగం చదువు నాగమణికి కేవలం సినిమా పత్రికలు చదివి అర్థం చేసుకోగల జ్ఞానం మాత్రం కలిగించింది. ఆమె తలలో అనేకమైన ఆలోచనలు కలిగాయి. తను చాలా అందమైనదని అనుకొనేది. తనకు నటన కూడా బాగా తెలుసునని ఆమె అభిప్రాయం. తను సినిమాలో నటించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటానని ఆమెకు అభి

# ఘటన

23—వ పేజీ తరువాయి

వ్యక్తిని తిరిగి కలుసుకొన్నాడు వెంకట్రావు. అతడితో వారి గ్రామం వెళ్లాడు.

## 2

పెళ్లిళ్ల రోజులు కావడం నుంచి ఆ రాత్రి గురునాథరావు ఎక్కిన రైలులో జనం కిటకిట లాడుతున్నారు. ఒక మూలను నిలబడడానికి మాత్రం అతడికి స్థలం దొరికింది. గోల, గొడవ విపరీతంగా ఉన్నవి. తన పంట్లాం జేబులోంచి మనీపర్సు సగం పైకి వచ్చినట్టు గుల్రునాథరావు చూచుకోలేదు.

కాని గురునాథరావు పక్కనే నిలబడిఉన్న రంగా దానిని గమనించాడు. రంగా మనీపర్సులనే గమనిస్తూ ఉంటాడు. గురునాథరావు మనీపర్సు చూడగానే అతడికి ఎక్కడలేని సంతోషం కలిగింది. మెల్లిగా తన చేతిని పోనిచ్చి మెరుపులాగ దానిని అందుకొన్నాడు. కాని రంగా ఆత్మ విశ్వాసం ఎక్కువ కావడంచేతనో, పర్సు అప్పటికే చాలాభాగం జేబుని విడిచిఉండడంచేతనో అతడి చెయ్యి తగలగానే అది క్రింద పడిపోయింది.

పర్సు కింద పడగానే చూచుకొన్నాడు గురునాథరావు.

'మీ పర్సు కింద పడిపోయింది'' అన్నాడు రంగా.

''అవును. నేను పరధ్యానంగా ఉన్నాను'' అంటూ పర్సు తీసుకుని యథాస్థానంలోనే భద్రపరిచాడు గురునాథరావు.

''అంత పరధ్యానంగా ఉండకండి. జేబులు కొట్టేవారు ఉంటారు'' అన్నాడు రంగా.

రంగా ఆ స్టేషను విడిచి ఎప్పుడూ వెళ్లడు. రైలు వచ్చి జనం దిగుతున్నప్పుడు, ఎక్కుతున్నప్పుడు రంగా వాళ్లమధ్య ప్రవేశిస్తాడు. ఒకటో, రెండో పర్సులు సంపాదిస్తాడు. ఈరోజు అలాగే జనం దిగుతున్నప్పుడు ఆ పెట్టెలోకి తను ఎక్కుతూ ఒక పర్సు సంపాదించాడు. ఒక నిముషం ఆగి తిరిగి దిగుదా మనుకుంటున్న సమయానికి గురునాథరావు పర్సు అతడి కంట బడడం, తను ప్రయత్నించడం, విఫలుడు కావడం జరిగాయి. ఇదివరకు ఎన్నడూ తను చెయ్యి వేసిన పర్సు రంగాకి తప్పిపోలేదు. అతడి అభిమానం దెబ్బతిన్నది. ఎలాగైనా గురునాథరావు పర్సు కొట్టాలనే పట్టుదల అతడిలో హెచ్చింది. వ్యవధి ఇచ్చి ప్రయత్నించవచ్చును అనుకొన్నాడు రంగా. రైలు కదిలినా అతడు దిగలేదు.

కొంతసేపటికి గురునాథరావుగారికి కూర్చోడానికి స్థలం దొరికింది. ఎవరికీ అనుమానం కలుకుండా రంగా కూడా అక్కడికి చేరడానికి చాలా కాలం పట్టింది. ఆ తర్వాత పర్సుకోసం ప్రయత్నించడానికి కొంతకాలం వరకు అవకాశం దొరకలేదు. చివరికి టైము నాల్గు ఘంటలు కావస్తోంది. బండిలో చాలాకు నిశ్శబ్దం అయింది. కొందరు నిద్రపోతున్నారు కొందరు కునుకుపాట్లు పడుతున్నారు. గురునాథరావు కూడా కూర్చొని కునుకుపాట్లు పడుతున్నాడు. వీలు చూచుకొని రంగా అతడి పర్సు కొట్టేశాడు.

తన పర్సు పోయిన అయిదు నిముషాలకు గురునాథరావు లేచి నిల్చున్నాడు. వచ్చే స్టేషనులోనే అతడు దిగాలి. అప్రయత్నంగా అతడి చెయ్యి జేబులోనికి పోయింది. జేబు ఖాళీగా ఉన్నది. హడావిడిగా వెతకడం మొదలెట్టాడు.

''ఏమిటి వెతుకుతున్నారు ?'' అని అడిగాడు రంగా.

''నా పర్సు మళ్లీ ఎక్కడో పడిపోయింది.'' అన్నాడు గురునాథరావు.

రంగా కూడా గురునాథరావుతోబాటు పెర్సు వెదకడం మొదలుపెట్టాడు. ఎక్కడా కనిపించలేదు. ఇంతలో ఆ స్టేషను వచ్చింది. తను వెళ్తున్నది పెళ్లిచూపులకి. ప్రస్తుతం చేతిలో చిల్లిగవ్వ లేదు. టిక్కెట్టు కూడా పర్సులోనే ఉండిపోయింది. రైలు దిగగానే పర్సు పోయిందని, టిక్కెటు లేదని కాబోయే మామగారికి చెప్పుకోవాలి. ఆయన ఏదో సహాయం చేస్తాడు. కాని తను లోకువ అయిపోతాడు. ఇదంతా బూటకం అని ఆయన అనుకోవడానికి కూడా అవకాశం ఉన్నది. ఈ పరిస్థితులలో తను రైలు దిగకపోవడమే మంచిదని హఠాత్తుగా నిశ్చయానికి వచ్చాడు గురునాథరావు. తను తరువాత వచ్చే స్టేషనులో దిగి తిరుగు రైలులో తన వూరు వెళ్లిపోవచ్చును. టిక్కెట్టు లేకుండా తిరిగి ప్రయాణం చెయ్యడం ప్రమాదం. కాని తనకు గత్యంతరం లేదని, తను బయల్దేరినవేళ బాగులేదని అనుకొన్నాడు గురునాథరావు.

అతడు రైలు దిగలేదు. కాని తిరుగు రైలు కోసం రంగా ఆ స్టేషనులో దిగిపోయాడు.

ఆ స్టేషనులో దిగినవారు ఆ చివర ఒక వృద్ధురాలు, ఈ చివర రంగా మాత్రమే. అందుచేత టార్చిలైటు వేసుకుంటూ సుబ్బయ్య తిన్నగా రంగా వద్దకు వచ్చాడు.

''ఒక్కడివే వచ్చావా బాబూ'' అని రంగాని పలకరించాడు సుబ్బయ్య.

రంగా మాట్లాడలేదు.

''వెంకట్రావు రాలేదా'' అని తిరిగి ప్రశ్నించాడు సుబ్బయ్య.

''నాతో ఎవరూ రాలేదు. మీ రెవరు ?'' అన్నాడు రంగా.

''నేనే సుబ్బయ్యని. నీకు వెంకట్రావు చెప్పే ఉంటాడు. ఇంటివద్ద అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చును ఇక్కడికి సుమారు ఆరు మైళ్లు ఉంటుంది మా వూరు. రిక్షా సిద్ధంగా ఉన్నది మనం ఇంటికి చేరేసరికి ఆరు ఘంటలు అవుతుంది. నువ్వు వెంటనే స్నానం అదీ చేసి కాఫీ తీసుకొని ఎనిమిది ఘంటలలోగానే మా పిల్లను చూడాలి. లేకపోతే వర్జ్యం వస్తుంది. వర్జ్యం పోయాక తిథి మారిపోతుంది.'' అన్నాడు సుబ్బయ్య.

ఒక కాబోయే పెళ్లికొడుకుగా తనని సుబ్బయ్య భావిస్తున్నాడని, ఇప్పు డింటికి తీసుకువెళ్లి తన కూతుర్ని చూపించబోతున్నాడని రంగా గ్రహించాడు. సుబ్బయ్య అనుకొంటున్న వ్యక్తి తను కాదని చెప్పబోయాడు రంగా. కాని ఇదొక దిక్కుమాలిన స్టేషనులాగ కన్పిస్తున్నది. ఇక్కడ కనీసం అణా రకం టీనీళ్లు కూడా దొరికేటట్లు లేదు. సుబ్బయ్య ఇంటికి వెళ్తే కాఫీ ఫలహారాలు దొరకడం గ్యారంటీ. వాటికోసం అయినా వెళ్లవచ్చును. అనుకొన్నాడు రంగా. ఇంతలో సుబ్బయ్య వేసుకొన్న లాల్చీ పక్క జేబులోనున్న చక్రవాకంలాంటి మనీపర్సు రంగా కంట పడింది. సుబ్బయ్య వెంట


క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలెండరు బొమ్మలను క్యాలెండరు మాన్యుఫ్యాక్చర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము. మంచి కమీషన్‌పై పని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి :

**AJANTA ART CALENDAR Mfg.Co**

*P. B. 255, MADRAS—1.*

Swastik



''హిస్ మాస్టర్స్ వాయిస్''

**H. M. V.**

క్రొత్తమోడలు రేడియోలు పనిచేయుటలోను, శ్రావ్యములోను శ్రేష్ఠమైనవి

"లిటిల్ నిప్పర్" AC/DC మోడలు. 5270 ధర రు. **250/-**

**"7 ట్రాన్సిస్టర్ - కాస్మోపాలిటన్"** మోడలు. 5760 ధర రు. **350/-**

**"8 ట్రాన్సిస్టర్ - ఫైర్‌బర్డు"** మోడలు—5761 ధర రు. **475/-**

(ఎక్సైజు, స్థానికపన్నులు అదనం)

అనేకరకాల రేడియోలు, స్పేర్‌పార్టులు లభించును

**మాధవ & కో,**

పార్కురోడ్ : విజయవాడ 1.



తగ్గింపు ధరలకు అమ్మకం



ఆకర్షణీయమైన రంగులలో మిక్కిలి అందమైన చేనేత చీరలు ఒక్కొక్కటి ధర రు. 7/50. 2 చీరలు రు. 14. 3 చీరలు రు. 20 పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

ఉత్తమ రకం చీరలు 1కి రు. 14, 2 చీరలు రు 25/-3 చీరలు రు. 37/- పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం.

**బహుమతులు** – 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్. 3 చీరలు కొనువారికి ఒక బ్లవ్స్, ఒక జత ఇయర్‌టాప్స్, కొద్ది స్టాకు గలదు. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి. చీరలు నచ్చని యెడల సరియైన పరిస్థితిలో తిరిగి పంపిన ఖరీదు వాపసు చేయబడును.

THE ROYAL STORES (APM6)

Post Box No. 1774. Delhi 6.

వెళ్లడానికి రంగా వెంటనే నిశ్చయించాడు.

జేబులు తడుముకొంటూ "అరే, టికెట్టు కని పడడంలేదే" అన్నాడు రంగా.

"ఏమీ భయంలేదు. ఈ స్టేషను సిబ్బంది చాలా మంచివారు ఎవర్నీ టికెట్టు అడడగరు" అన్నాడు సుబ్బయ్య.

ఇంటివద్ద సుబ్బయ్య రంగా రిక్షా దిగారు. రిక్షావాడికి డబ్బులు ఇవ్వడానికి పర్సు కోసం జేబులో చెయ్యి పెట్టాడు సుబ్బయ్య. మనీపర్సు లేదు.

"ఏది ఏది" అంటూ కంగారుపడుతున్నాడు సుబ్బయ్య.

"ఏమిటి" అన్నాడు రంగా".

"మనీపర్సు కనబడడంలేదు' అన్నాడు సుబ్బయ్య

"మనీపర్సే ? ఎక్కడైనా పడిపోయిందా ? లేక పోతే యిక్కడ కూడా జేబులు కొట్టేవాళ్లు ఉన్నారా ?" అని అడిగాడు రంగా.

"ఇప్పటివరకు ఎవ్వరూ లేరు" అన్నాడు సుబ్బయ్య.

"రిక్షా కిరాయి నేను ఇచ్చేస్తాలెండి" అంటూ జేబులో చెయ్యి పెట్టాడు రంగా.

"వద్దు వద్దు. ఇంట్లోంచి తీసుకువచ్చి నేనే ఇచ్చేస్తా. రిక్షాకి నీచేత డబ్బులు యిప్పించేటంతటి అమర్యాదమనిషిని కాను" అంటూ సుబ్బయ్య ఇంట్లోకి వెళ్లి డబ్బులు తీసుకువచ్చి రిక్షావాడిని పంపారు.

రంగా స్నానంచేసి కాఫీ ఫలహారాలు సేవించాక నాగమణిని సుబ్బయ్య, అతడి భార్య చూపించారు. సుబ్బయ్య పెట్టించిన ఆ ముహూర్తంలో కొంత బలం లేకపోలేదు. ఎంతమంది అమ్మాయిలనో చూచాడు రంగా కాని నాగమణి అతడి మనస్సు నాకర్షించినట్టు ఇంకెవ్వరూ ఆకర్షించలేదు. నాగమణి కూడా మద్రాసు వగైరా తిరిగి వచ్చినదే. కాని ఆమెను రంగా కప్పించినంత అత్యద్భుతంగా ఇదివర కెవ్వరూ కప్పించలేదు. ఇద్దరి మనసులూ కలిశాయి.

"ఏం నాయనా! మా అమ్మాయి నచ్చిందట్నా? ఎలాగున్నది ?" అని ప్రశ్నించాడు. సుబ్బయ్య.

"అద్భుతంగా ఉన్నది" అన్నాడు రంగా.

"మరి పెళ్లి చేసుకోవడానికి అంగీకరించినట్లేనా?" అన్నాడు సుబ్బయ్య ఆనందంతో.

"పూర్తిగా ఇష్టమే" అన్నాడు రంగా.

"ముహూర్తం వీలైనంత త్వరలో పెట్టిస్తాను" అన్నాడు సుబ్బయ్య.

"తప్పకుండా" అన్నాడు రంగా.

"కట్నాలు, లాంఛనాలు గురించి నీ ఉద్దేశం ఏమిటి ?" అన్నాడు సుబ్బయ్య.

"మీకు కల్గినంతా, తోచినంతా ఇవ్వండి ఆ విషయాలలో నా కేవీ షరతులు లేవు" అన్నాడు రంగా.

రంగా బయటకు వెళ్తే ఎవరు ఏమిటి చెప్పేస్తారో అన్న భయంతో సుబ్బయ్య అతడిని ఇల్లు దాటి ఎక్కడికీ పోనివ్వలేదు. సుబ్బయ్య మాత్రం వెళ్లి ముహూర్తం పెట్టించి వచ్చాడు. పదిహేను రోజులలోనే కుదిరింది.

3

[illegible] లా కొరవంగా చూచారు

# ఘటన

ఆ వ్యక్తి వాళ్లూను. కాని సాయంత్రం వరకు పెళ్లి కొడుకుల్ని చూపించడంగాని, పెళ్లి విషయాలు మాట్లాడడం గాని ఎవ్వరూ చెయ్యలేదు. ఏమిటి కారణం అని వెంకటరావు వ్యక్తిని ప్రశ్నించాడు.

"నేను శరభయ్యగారి పెద్ద అల్లుణ్ణి. వారు ప్రస్తుతంగా గ్రామాంతరం వెళ్లారు. రేపు ఉద యము తిరిగి వస్తారు. ఈ విషయం మీతో వారే మాట్లాడాలి" అన్నాడు వ్యక్తి.

శరభయ్య ఆ గ్రామంలో పెద్ద మోతుబరి కాక పోయినా చుట్టుపట్ల ఆయనకు పెద్దమనిషి అని చాలా పేరు ఉన్నదని వెంకట్రావు తెలుసుకొన్నాడు శరభయ్యది పెద్ద సంసారమని, అతడికి తొమ్మండు గురు ఆడపిల్లలని, పురుష సంతతి లేదని కూడా తెలిసింది. పెళ్లికొడుకులు శరభయ్యకు ఎవరో దగ్గరవారై ఉండాలి అనుకొన్నాడు వెంకట్రావు

మరునాడు శరభయ్య వచ్చాడు. అతడు వచ్చిన వెంటనే వ్యక్తి అతడికి అన్ని సంగతులు చెప్పాడు అతర్వాత వెంకట్రావుని పరిచయం చేశాడు.

ఓ అధికారి 'అతి రహస్యం' అని ఉన్న కవర్ని తన క్రింద ఉద్యోగికి ఇచ్చాడు. అందులో ఇలా ఉన్నది!

"మా శ్రీమతి ఆరు గంటల బండికి ఢిల్లీ వెళ్ళాలి. స్టేషన్ కు పంపించారా!"

రాధానాథ్ (బెంగుళూరు)

తోబుట్టువయ్యాక శరభయ్య అసలు విషయంలోకి వచ్చాడు.

"నాకు తొమ్మండుగురు ఆడపిల్లలు. ఇప్పటికి ఏడుగురికి ఈ ప్రాంతపు గ్రామాల్లో పెళ్లిళ్ళుచేసి అత్తవారిళ్లకు పంపాను. ఇప్పుడు ఎనిమిదవది పెళ్లికి సిద్ధంగా ఉన్నది. దానిని గురునాథరావుకి ఇచ్చి పెళ్లి చెయ్యాలని మా సంకల్పం. గత ఆదివారం అతడు వచ్చి మా పిల్లను చూశాడు. వచ్చినట్లే కప్పించాడు. ఇంతలో మీరు గురునాథరావుకి ఇంకొక సంబంధం తెచ్చినట్లు, అక్కడకు వచ్చిన మా పెద్ద అల్లుడికి దైవికంగా తెలిసింది. సమయమూ పెళ్లి కం వాడు కాబట్టి మిమ్మల్ని మర్యాదగా ఇక్కడకు తీసుకువచ్చాడు. వైవాహికాంలో బొంకవచ్చునట. ఇది అసలు సంగతి. మిమ్మల్ని ఇక్కడకు తీసుకు వచ్చిన కారణం గ్రహించే ఉంటారు. మీకు ఒక సంగతి చెప్పాలి. మేము గురునాథరావు ఈ ప్రదేశా లకి చెందినవాళ్లం. మీరు ఎక్కడినుండో వచ్చి స్థిరపడుతున్న మా సంబంధానికి పోటీపడడం న్యాయంకాదు. మీరు గురునాథరావుని విడిచి ఇంకెక్కడైనా ప్రయత్నాలు చేసుకోండి" అన్నాడు శరభయ్య.

ఒక టోపీ వేశారే అనుకొన్నాడు వెంకట్రావు తను మంచి సంధిలో పడ్డాను. శరభయ్య మాటా కాదన్నాడా—ఇది వాళ్ల స్వగ్రామం, తను ఒంటరి గాడు. ఏం చేసినా [illegible]

కట్టు ఒప్పుకుంటే ఇంతవరకు తను చేసిన ప్రయత్నము విఫలమయిపోతుంది. ఏమిటి చెప్పడమో తెలియక మౌనం వహించాడు వెంకట్రావు.

వెంకట్రావు జవాబు ఇవ్వకపోవడం చూచి శర భయ్య మళ్లా చెప్పాడు. "మీరు ఇంతవరకు ఈ సంబంధం గురించి శ్రమపడ్డారు. సొమ్ము కూడా ఖర్చు చేశారు. సాధక బాధకాలు నాకూ తెలు సును. మీ శ్రమకు ప్రతిఫలంగా ఏదో ముట్ట చెప్తాను. మీరు సంతోషంగా వెళ్లండి."

ప్రతిఫలం ముట్టచెప్తానని శరభయ్య అనడంతో వెంకట్రావు సమ్మతించాడు. "మీరు చెప్పింది సబబుగా ఉన్నది. అయితే నేను శలవు తీసు కొంటాను" అంటూ లేచాడు

"ఇంత ఎండతో వెళ్లడం ఏమిటి ? సాయం త్రము వెళ్లండి" అన్నాడు శరభయ్య.

విశ్రాంతితీసుకొని సాయంత్రం తిరిగి ప్రయాణం అయ్యాడు వెంకట్రావు. ఇంతలో గురునాథరావు అక్కడికి వచ్చాడు. అతడు రావడం అందరికీ ఆశ్చర్యం కలిగింది.

"మీరు ఇక్కడికి వచ్చారేం" అన్నాడు వెంక ట్రావుని చూస్తూ ఆశ్చర్యంగా గురునాథరావు.

"ఇదే మా చెల్లెలిగారి యిల్లు" అన్నాడు వెంక ట్రావు తడుముకోకుండా.

వెంకట్రావుని ఇక్కడ చూచి గురునాథరావు నిజం గ్రహిస్తాడేమో అని కంగారుపడుతున్న శర భయ్యకు, అతడి పెద్ద అల్లుడికీ జవాబు బాగా నచ్చింది. వెంకట్రావు తెలివితేటలకి వాళ్లు సంతో షించారు

"వెంకట్రావు నీకు తెలుసునన్నమాట. ఇతడు మా బావమరిది" అన్నాడు శరభయ్య.

తను వచ్చిన విషయం ఎలాగ చెప్పడమా అని వెంకట్రావుని చూచినప్పటినుండి సంకోచిస్తున్న గురునాథరావుకి ఈ చుట్టరికం తెలియగానే ధైర్యం కలిగింది. అతడు శరభయ్యవైపు తిరిగి "మీ అమ్మా యిని పెళ్లి చేసుకోవడానికి నేను ఇష్టపడ్డాను. వీలైనంత త్వరలో ముహూర్తం పెట్టించండి" అన్నాడు.

కుమార్తె పెళ్లి నిశ్చయమైనందుకు శర భయ్య సంతోషంతో పొంగిపోయాడు. "ఇక్కడ కూర్చో గురునాథం. నేను ఇప్పుడే ముహూర్తం పెట్టించి వస్తాను" అంటూ లేచాడు.

ఒక పెద్ద బొంకు బొంకాడు గురునాథరావు "పరిగ్గా పరిగ్గా బయల్దేరే సమయానికి కడుపులో ప్రచండమైన నొప్పి వచ్చింది. ఆగి పోయాము. ఇంతలో నా కొక ఆలోచన కలిగింది. మీ సుబ్బయ్యగారి అమ్మాయిని నేను చేసుకోవడం భగవంతుడికి ఇష్టం లేదనిపించింది. అందుచేత ఈ సంబంధం నిశ్చయం చేసుకొందామని నిశ్చయం చేసుకొన్నాను. ఈ అమ్మాయి కూడా మా మేన కోడలే కాబట్టి మీరు విచారించ నక్కరలేదు" అన్నాడు గురునాథరావు.

యదార్థం ఇది. రాత్రి రైలులో పర్సు పోవడం, అతర్వాత తనకు జరిగిన అవమానాలు, పడిన ఇబ్బందులతో గురునాథరావుకు సుబ్బయ్యగారి వూరు వెళ్లడం అంటే విరక్తి కలిగింది. అంతకంటే శరభయ్య కూతుర్ని చేసుకొంటే నయం అని పించింది అతడికి.

